క్లుప్తంగా

ఫ్యాన్ల బహూకరణ



చెన్నారావుపేట : మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి పాపయ్యపేట హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ జాటోత్ యాకూబ్ మంగళవారం రెండు సీలింగ్ ఫ్యాన్‌లు బహూకరించారు. దీంతో ఎస్ఓ జ్యోతి యాకూబ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఖానాపురం : మండలంలోని అశోక్‌నగర్‌లో గల తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ సైనిక్ స్కూల్(బాలుర)లో క్షౌరశాల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ స్కూల్‌లోని విద్యార్థులకు కటింగ్ చేయడానికి ఆసక్తి గల నాయీబ్రాహ్మణులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను నేటి(బుధవారం) నుంచి ఈనెల 8వ తేదీ సాయంత్రం 4 గంటల వరకు సైనిక్ స్కూల్ కార్యాలయంలో అందించాలని సూచించారు. పూర్తి వివరాల కోసం సైనిక్ స్కూల్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఇంటి స్థలం కోసం..

పర్వతగిరి : మండలంలోని అనంతారం గ్రామంలో ఇంటి స్థలం కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ కోమి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. అనంతారం(శివారు గోపనపల్లి) రెవెన్యూ పరిధిలోని ప్రజలు బుధవారం నుంచి 8వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు దారులు స్థానిక గ్రామ నివాసి అయి ఉండాలని, దారిద్ర్య రేఖకు దిగువన ఉండి ఇళ్లు లేకుండా ఉండాలన్నారు. ఆహార భద్రత కార్డు తప్పక కలిగి ఉండాలని తెలిపారు. రెవెన్యూ అధికారుల వద్ద దరఖాస్తు పత్రం తీసుకుని ఆధార్‌కార్డు, ఆహార భద్రత కార్డు జతచేసి ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు సమర్పించాలని సూచించారు.

మైక్‌సెట్ అందజేత

ఖానాపురం : మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో స్వర్గరథం వాహనానికి మంగళవారం మైక్‌సెట్ అందజేశారు. శ్రీచైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట రవి ఆధ్వర్యంలో రూ.15,400 విలువ గల సామగ్రిని గ్రామ డెవలప్‌మెంట్ సొసైటీ అధ్యక్షుడు కత్తాల వెంకన్న, ఉపాధ్యక్షుడు వెన్ను పూర్ణచందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, సురేందర్, మధు, కుమార్, యాకస్వామి పాల్గొన్నారు.

ఫ్రీజింగ్ ఎత్తివేయాలి

ఖానాపురం : మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన రైతుల ఖాతాల ఫ్రీజింగ్ ఎత్తివేయాలని మహిళా రైతులు శారద, స్వప్న కోరారు. ఈ మేరకు మంగళవారం ఖానాపురం ఏపీజీవీబీ మేనేజర్‌ను కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకు సంబంధించిన ఖాతాలకు ఫ్రీజింగ్ వేయడం వల్ల రైతుబంధు, ధాన్యం డబ్బులు, ఇతర రుణాల నిధులు తీసుకోవడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. అధికారులు స్పందించి ఫ్రీజింగ్ ఎత్తివేయాలని కోరారు. అలాగే గ్రామానికి చెందిన సీఏ సమస్యలను సైతం పరిష్కరించాలని కోరుతూ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఖానాపురం : మండలంలోని మంగళవారిపేటలో సీసీరోడ్డు నిర్మాణ పనులను ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణాలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



గీసుకొండ : మండలంలోని ఊకల్ నాగేంద్ర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సముద్రాల సుదర్శనాచార్యులు జ్యోతిష్య శాస్త్రంలో పీజీ పట్టా పొందిన సందర్భంగా మంగళవారం ఆయనను పలువురు సన్మానించారు. గీసుకొండ ఎస్సై సట్ల రాజు, సర్పంచ్ మొగసాని నాగదేవత శంకర్, గంగదేవిపల్లి మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి దంపతులు , ప్రభుత్వ ఉపాధ్యాయులు కర్ణకంటి రాంమూర్తి, ఐలోని అభిషేక్, పలువురు భక్తులు సన్మానించిన వారిలో ఉన్నారు.

ప్రజా సంక్షేమమే బీజేపీ ధ్యేయం

- బీజేపీ అభివృద్ధిపై కరపత్రాల పంపిణీ
- మోదీ సభకు తరలిరావాలని పిలుపు



నర్సంపేట: కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

నర్సంపేట : ప్రజా సంక్షేమమే బీజేపీ ప్రభుత్వ ధ్యేయమని అల్పాకాళిక విస్తారక్ కోడె అశోక్ అన్నారు. ఈ మేరకు మేరా బూత్ సబ్ సే మజ్బూత్ కార్యక్రమంలో మంగళవారం పట్టణంలోని 31వ బూత్‌లో బూత్ అధ్యక్షుడు, కమిటీ సభ్యులతో మోదీ తొమ్మిదేళ్ల పాలనపై ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జరిగే మోదీ సభకు బూత్ స్థాయిలో కార్యకర్తలు తరలి రావడానికి శక్తికేంద్ర ఇన్‌చార్జ్‌లు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహరాములు, ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామాంజనేయులు జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, ఎస్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, యువమోర్చా అధ్యక్షుడు గూడూరు సందీప్, కిసాన్ మోర్చా అధ్యక్షుడు కందికొండ శీను, శక్తికేంద్ర ఇన్‌చార్జి కూనమళ్ల పృథ్వీ, కందగట్ల నాగరాజు, చింతం విజయరాణి, తదితరులు పాల్గొన్నారు.

మోదీ సభను విజయవంతం చేయాలి

వర్ధన్నపేట : ఈ నెల 8న హనుమకొండలో నిర్వహించే ప్రధాని మోదీ బహిరంగ సభకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి పార్టీ మండల అధ్యక్షుడు రాయపురం కుమారస్వామి అధ్యక్షత వహించగా ముఖ్య



వర్ధన్నపేట: మాట్లాడుతున్న ముత్తిరెడ్డి కేశవరెడ్డి

అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి హాజరై మాట్లాడారు. గత 30 ఏళ్ల చరిత్రలో దేశానికి ప్రధానులుగా ఉన్న వారు ఒక్కరూ కూడా వరంగల్ జిల్లాను సందర్శించలేదని, తదుపరి ప్రపంచ నాయకుల చేత కొనియాడబడుతున్న నాయకుడు, ప్రధాని నరేంద్రమోదీ వరంగల్ జిల్లాకు రావడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. దేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీకి ఘన స్వాగతం పలకాలన్నారు. మండలంలోని నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.సమావేశంలో నాయకులు సగరపల్లి శ్రీనివాసులు, నాంపెల్లి యాకయ్య, తాళ్లపెల్లి



గీసుకొండ : మాట్లాడుతున్న విజయ్‌చందర్ రెడ్డి

కృష్ణమూర్తి, కర్ర సోమిరెడ్డి, సింధం శ్రీనివాస్, సురేష్, డోలి సతీష్, కత్తి వెంకన్న, రాజుతోపాటు తదితరులు ఉన్నారు.

గీసుకొండలో..

గీసుకొండ : ఈ నెల 8 హనుమకొండ ఆర్ట్స్ కళాశాలలో జరిగే ప్రధాని మోదీ విజయ సంకల్ప సభకు బీజేపీ కార్యకర్తలు, నాయకులు తరలిరావాలని బీజేపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పెసరు విజయ్‌చందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో బీజేపీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాదారపు శివకుమార్, ఆడెపు రమేశ్, కామగోని రఘుపతి, రమేశ్, లెంకపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నెక్కొండ : జీపీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు భూక్యా నరేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 6న తలపెట్టనున్న సమ్మె వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆయన సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గోపి, వెంకన్న, మౌనిక, రాజు, కృష్ణ, హేమలత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించడంతో ఉద్యోగులు, కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనం రూ. 19 వేలు అందించాలన్నారు. జీఓ నంబరు 51ని సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, పాత వర్కర్స విధానాన్ని కొనసాగించాలని ఆయన కోరారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి



సంగెం : మండలంలోని ఎల్గూర్‌రంగంపేటలో గొర్రెల మందపై వీధికుక్కలు దాడిచేసి బీభత్సం సృష్టించాయి. బోనాల కృష్ణమూర్తి గొర్రెల పెంపకమే జీవనాధారంగా కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. రోజు మాదిరిగానే గొర్రెలను పాకలో తోలి ఇంట్లో నిద్రించాడు. సోమవారం అర్ధరాత్రి వీధికుక్కల గుంపు ఒక్కసారిగా గొర్రెల మందపై దాడిచేసి వాటిని తీవ్రంగా గాయపరిచాయి. మంగళవారం ఉదయం నిద్రలేచి చూసేసరికి 10 గొర్రెలు మృతిచెందగా మరికొన్నిటికి గాయాలయ్యాయి. సందర్భంగా బాధిత రైతు కృష్ణమూర్తి మాట్లాడుతూ తన కుటుంబపోషణకు జీవనాధారమైన గొర్రెల మృతితో రూ.లక్షకు పైగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశాడు. మృతి చెందిన గొర్రెలను సర్పంచ్ పోతుల ప్రభాకర్, ఎంపీటీసీ బానోత్ పద్మ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శాబోతు శ్రీనివాస్‌లు సందర్శించి పరిశీలించారు. కాగా వీధి కుక్కల నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

రేపటినుంచి కమిటీల ఎన్నిక

వర్ధన్నపేట : ఈ నెల 6వ తేదీ నుంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్, మండల, గ్రామ, టౌన్ కమిటీలను నియమించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం వర్ధన్నపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగరి ప్రీతం ఆదేశాల్లో భాగంగా నూతన కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. ఈ సమావేశంలో నాయకులు మల్లెపాక సమ్మయ్య, చిదుముల్ల బాస్కర్, చెరిపెల్లి బాబు, బెజ్జం పాపారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటయ్య

అభినందనలు



ఖానాపురం : విద్యార్థులు చదువులో రాణించాలని ప్రిన్సిపాల్ దామెర రాజేందర్ అన్నారు. ఈ మేరకు మండలంలోని బుధరావుపేట మోడల్‌స్కూల్‌కు చెందిన విద్యార్థి కూస సౌమ్య బాసర ఐఐఐటీలో సీటు సాధించడంతో మంగళవారం ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువులో రాణించే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి

నర్సంపేట : నెక్కొండ : ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్పీ రాష్ట్ర నాయకుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో ఎమ్మెస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి మంద రాజు ఆధ్వర్యంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ 29వ ఆవిర్భావ మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ వరంగల్ రాకను ఆహ్వానిస్తూ సుదీర్ఘకాలంగా జరుగుతున్న ఎస్సీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. తడుగుల విజయ్, మామిడి కరుణాకర్, బైరపోగు శివకుమార్, ముక్కెర ముకేష్, జాంబవ్, బాబురాజు యాదవ్, మాదాసి బాబు, మాతంగి బాబు, గుడారి సదయ్య, తదితరులు పాల్గొన్నారు.

వేడుకలను విజయవంతం చేయాలి

రాయపర్తి : ఈనెల 7న వరంగల్‌లో నిర్వహించే ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని ఎంఎస్పీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్‌మాదిగ కోరారు. మంగళవారం తిర్మలాయపల్లి గ్రామంలో సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణతోపాటు అనేక ప్రజా సమస్యలకోసం పోరాటం చేసిన మంద కృష్ణమాదిగ పోరాటాలను గుర్తు చేసుకోవాలని కోరారు. ఈ సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు రామారపు శ్రీనివాస్‌మాదిగ, ఐత రాజు, వశపాక కుమార్, కందికట్ల శ్రీనివాస్, వంగాల మైపాల్, డీలర్ యాకయ్య, వశపాక కుమారస్వామి, సుధాకర్, వశపాక రవి, మేడ శేఖర్, విక్రమ్ పాల్గొన్నారు.



రాయపర్తి: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లబెల్లి : ఈ నెల 7వ తేదీన వరంగల్ ఓ సీటీ మైదానంలో నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ మహాసభకు మాదిగ, మాదిగ ఉపకులాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలి ఆ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ పిలుపునిచ్చాడు. మండల కేంద్రంలో మాదిగల చైతన్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందే కార్తిక్ మాదిగ, నాయకులు నాగెల్లి ప్రకాశ్, కరుణాకర్, వాసంపల్లి చైతన్య, జన్ను ప్రభాకర్, నాగెల్లి అనిల్, పూట సాగర్, నవీన్, పవన్, శ్రీకాంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

7న సర్వసభ్య సమావేశం

సంగెం : మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ కళావతి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే మండల సర్వసభ్య సమావేశానికి ఆయా శాఖల అధికారులు సమగ్ర నివేదికలతో, ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.


పరామర్శ

పర్వతగిరి : మండల కేంద్రంలోని దేవీలాల్ తండాకు చెందిన బానోత్ మంగ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. కాగా, బాధిత కుటుంబ సభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతిసోమేశ్వర్ రావు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు.

సమన్వయంతోనే అభివృద్ధి

సంగెం : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు అధికారులకు ఎంపీటీసీ సభ్యులు వారధిగా ఉండి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ కందకట్ల కళావతి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసి నాలుగేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి నాలుగో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీఓ కొమురయ్య, గణేష్, యాకయ్య, ఏఈలు, ఏపీఓ, వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గీసుకొండ : ఎంపీపీ బీమగాని సౌజన్య, ఎంపీటీసీలు ఎన్నికై నాలుగేళ్లు పూర్తైన సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని మంగళవారం హనుమకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. తమ ఎన్నికకు అన్ని విధాల కృషి చేసిన ఆయనకు వారు కృతజ్ఞతలు తెలిపి స్వీట్లు పంచారు. భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఎంపీటీసీ నగరబోయిన రజితసారంగపాణి, మండల కోఆప్షన్ సభ్యులు ఎండీ రహీం, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీసుకొండ: మాజీ ఎమ్మెల్సీ కొండా మురళిని కలిసిన ఎంపీపీ, ఎంపీటీసీలు, నాయకులు

కొనాయమాకుల ఎత్తిపోతల జాడేది?

గీసుకొండ : మండలంలోని రైతులకు సాగునీరు అందించేందుకు చేపట్టిన కొనాయమాకుల ఎత్తిపోతల పథకం పనులు కొన్నేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయని, ఈ విషయంలో పరకాల ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాలని టీడీపీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ గన్నోజు శ్రీనివాసాచారి ప్రశ్నించారు. మంగళవారం మండలంలోని కొమ్మాల, విశ్వనాథపురం, నందనాయక్ తండా గ్రామాల్లో ఇంటింటికి గన్నోజు పేరుతో చేపట్టిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కొనాయమాకులలోని పాముల బోడు, మల్లెతోట భూముల కబ్జా వ్యవహారం మండల ప్రజలకు తెలుసునని, ఎస్సారెస్పీ కాకతీయ కాల్వ మొరం దోపిడీ జరుగుతున్నా అధికారులు ఎవరూ చర్యలు తీసుకోవడం లేదేమిటని ప్రశ్నించారు. బీసీ బిడ్డగా తనకు అవకాశం ఇవ్వాలని ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు గూడ సంపత్‌రెడ్డి, కేదాసి స్వామి, సాంబరెడ్డి, పరుషరాములు, పలు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలన.. రైతులకు మరణశాసనం

మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి : తెలంగాణ రాష్ట్రంలో 9 ఏళ్లుగా సాగుతున్న కేసీఆర్ పాలన రైతులకు మరణ శాసనమని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని మైసంపల్లి గ్రామంలో హాథ్‌సే హాథ్ జోడోయాత్రలో భాగంగా సోమవారం రాత్రి పాదయాత్ర నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రైతుల ఖాతాలో ఎకరాకు రూ.10 వేలు జమ చేస్తున్నామని గొప్పలు చెబుతున్న కేసీఆర్ ఇంధనం, విత్తనం, ఎరువుల ధరలు పెరిగిపోయిన విషయం చెప్పడం లేదన్నారు. మద్దతు ధర లేక రైతులు పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. పంట నష్టం ప్రకటించి మొహం చాటేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. అనంతరం పలువురు దళితులు దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్లు చెన్నూరి కిరణ్‌రెడ్డి, ఒలిగె నర్సింగరావు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.



పార్టీలో చేరినవారితో మాజీ ఎమ్మెల్యే దొంతి

కాంగ్రెస్ పార్టీలో చేరిక

చెన్నారావుపేట : మండలంలోని ఎల్లాయగూడెం గ్రామానికి చెందిన యాదవ సంఘం నాయకులు కర్రె పెద్ద ఐలయ్య, కర్రె చిన్న ఐలయ్య బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో మంగళవారం చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. అధికారంలోకి రాగానే పింఛన్ రూ. 4 వేలు అందిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యులను ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలని అన్నారు.

యువతకు ఆదర్శం వివేకానంద, అల్లూరి

వర్ధన్నపేట : స్వామి వివేకానంద, అదే విధంగా బ్రిటీష్ పాలనను వ్యతిరేకిస్తూ దేశం కోసం పోరాటం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు నేటి యువతకు ఆదర్శం అని జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఎస్సై ప్రవీణ్‌కుమార్ అన్నారు. స్వామి వివేకానంద వర్ధంతి, అల్లూరి సీతారామ రాజు జయంతిని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని ఇల్లందలో స్వామి వివేకానంద విగ్రహానికి, అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మహనీయులను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మోడెం కుమారస్వామి, పోషాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



స్వామి వివేకానంద విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎస్సై ప్రవీణ్‌కుమార్,బాధ్యులు

మంత్రి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు

వర్ధన్నపేట : పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలు వర్ధన్నపేటలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, అధికారుల సమక్షంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కేక్ కట్ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఎంపీపీ అప్పారావు.. దయాకర్‌రావుకు తినిపించి సంబురాలు జరుపుకున్నారు. ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, ఎంపీడీఓ రాజ్యలక్ష్మి, కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. అదే విధంగా వర్ధన్నపేట అటోనగర్‌లో బీఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్‌చార్జ్ అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి దయాకర్‌రావు సతీమణి ఉషాదయాకర్‌రావు, అరూరి విశాల్ పాల్గొని కేక్‌కట్ చేశారు. కిషోర్ రావు, విష్ణురావు, పవనితన్‌రావు, శ్రీనాథ్‌రావు, రావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు, కాట్రపల్లి కుట్టుశిక్షణ కేంద్రంలో కేక్‌కట్ చేసి సంబరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు మూనావత్ నర్సింహానాయక్, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, బిల్లా సుధీర్‌రెడ్డి, ఆకుల సురేందర్‌రావు, మధు, వనజారాణి, ఎండీ నయీం, గబ్బెట బాబు, ఉందాటి సతీష్, తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మార్గం సారంగం, సర్పంచ్ నర్సయ్య, ఎంపీటీసీ ఐత రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



విశాల్‌కు కేక్ తినిపిస్తున్న ఉషాదయాకర్‌రావు

పర్వతగిరి : తెలంగాణ రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్, ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, సర్వర్, పట్టాపురం ఏకాంతం గౌడ్, శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావు, మోహన్‌రావు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సదస్సుకు తరలిరావాలి

వర్ధన్నపేట : సామాజిక పింఛన్లు రూ.6 వేలకు పెంచాలని వీహెచ్‌పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలెపాక శంకర్ డిమాండ్ చేశారు. ఈ నెల 7న నిర్వహించే దివ్యాంగుల జాతీయ సదస్సుకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ కరపత్రాన్ని మంగళవారం అంబేద్కర్ సెంటర్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఎన్నో అవమానాలకు, వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ, వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడానికి సామాజిక పింఛన్లను రూ. 6 వేలకు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందె రాంబాబు, చెల్మ్కక రాజ్, గడ్డం కాశీం, బిర్రు మహేందర్, కొమ్ము శేఖర్, గోలి సుధాకర్, బిర్రు గోపాల్, హరీష్, మండ వెంకన్న, ఆడెపు సోమన్న, చింతపట్ల వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

దివ్యాంగులకు దళితబంధు ఇవ్వాలి

నర్సంపేట : దివ్యాంగులకు వెంటనే దళితబంధు పథకం మంజూరు చేయాలని నర్సంపేట పట్టణ కన్వీనర్ జనగం లక్ష్మయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వాలు, అధికారులు దివ్యాంగులకు చేయూతనివ్వాలని కోరారు. దళిత దివ్యాంగులందరికి దళితబంధు మంజూరు చేసి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పర్వతగిరి : మండలంలోని శ్రీకంఠమహేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి దాతలు మంగళవారం విరాళాలు అందజేశారు. చిర్ర ఎల్లగౌడ్ జ్ఞాపకార్థం రూ.10వేలు, చిర్ర కుమారస్వామి జ్ఞాపకార్థం రూ.5వేలు చిర్ర గణేష్ అందజేశారు. అలాగే మడ్డి ప్రసన్న జ్ఞాపకార్థం మడ్డి వెంకటేశ్వర్లు రూ.20వేలు అందజేశారు.

మినరల్ వాటర్ ప్లాంట్..

పర్వతగిరి మండలంలోని చింతనెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అమెరికాలో స్థిరపడిన రేణుకబొక్క మేడవరం మంగళవారం పల్లె పాటి స్వామిరావురాధమ్మ, మేడవరం సరోజినిదేవి జ్ఞాపకార్థం విద్యార్థులకు తాగునీటి శుద్ధి యంత్రాన్ని అందజేశారు. సుదర్శన్‌రెడ్డి, రమేష్‌బాబు, లక్ష్మణ్‌రావు, సర్పంచ్ గటిక సుష్మమహేష్, లింగారెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

బాలికలకు ఆర్డీఎఫ్‌లో ఉచిత విద్య

పర్వతగిరి మండలంలోని కల్లెడ ఆర్‌డీఎఫ్ వనితా అచ్యుతపాయ్ కళాశాల ఆధ్వర్యంలో పదో తరగతి చదివి ఉత్తీర్ణత సాధించిన, ఫెయిల్ అయినా బాలికలకు పదో తరగతి బేసిక్స్ అందించి ఇంటర్మీడియట్ విద్యను ఉచిత హాస్టల్ వసతితో అందించడం జరుగుతోందని ప్రిన్సిపాల్ జనార్దన్ తెలిపారు. మొదట సంప్రదించిన పది మందికే ఈ అవకాశం ఉంటుందని తెలిపారు. వివరాలకు 9963 316930 నంబర్‌లో సంప్రదించాలన్నారు.